

గణపురం : ఇంటింటా ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



కృష్ణకాలనీ : ఆలయంలో పూజలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

# గండ్రను భారీ మెజార్టీతో గెలిపించాలి

## బీఆర్ఎస్ నాయకుల ఇంటింటా ప్రచారం..

కృష్ణకాలనీ, అక్టోబర్ 27 : శాసన సభ ఎన్నికల్లో భూపాలపల్లి ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి భారీ మెజార్టీతో గెలవాలని కోరుతూ భూపాలపల్లి మున్సిపల్ పరిధిలోని 14వ వార్డు జంగేడులోని భక్తాంజనేయ స్వామి ఆలయంలో శుక్రవారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేశ్, బీఆర్ఎస్ భూపాలపల్లి అర్బన్ అధ్యక్షుడు కటకం జనార్దన్ పటేల్, 14వ వార్డు కౌన్సిలర్ ధార పూలమ్మాపోషయ్య, కో ఆప్షన్ మెంబర్ దొంగల ఐలయ్య స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా రమేశ్, కే జనార్దన్ మాట్లాడుతూ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి భూపాలపల్లి పట్టణానికి చేసిన అభివృద్ధి పనులే, మళ్లీ ఎన్నికల్లో గెలిపిస్తాయని, వచ్చే ఎన్నికల్లో భూపాలపల్లిలో గులాబీ జెండా ఎగురడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో భక్తాంజనేయ ఆలయ కమిటీ చైర్మన్ గడ్డం కుమార్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు సెగ్గం సిద్ధు, వార్డు అధ్యక్షుడు అట్కాపురం శ్రీనివాస్, నాయకులు కటకం సారంగపాణి, ఎం రాజయ్య, కొలిపాక రవి, గూడెపు ధర్మయ్య, దొంగల రమేశ్, క్రాంతి, స్వామి, రాజు, రమేశ్, మూర్తి, భద్రయ్య, నవీన్ చంద్ర, మధుకర్, తదితరులు పాల్గొన్నారు.

### భూపాలపల్లి రూరల్‌లో..

భూపాలపల్లి రూరల్ : భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 4,17, 22వ వార్డుల్లో బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు కటకం జనార్దన్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేశ్ గౌడ్, వార్డు అధ్యక్షుల ఆధ్వర్యంలో ఇంటింటా తిరుగుతూ ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు, మ్యానిఫెస్టోలో పెట్టిన పథకాలపై వివరించారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి ఆధ్వర్యంలో భూపాలపల్లి పట్టణంలో నిర్వహించిన అభివృద్ధిని వివరిస్తూ ప్రచారం చేశారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో గండ్ర వెంకటరమణా రెడ్డికి ప్రతి ఒక్కరూ ఓటు వేసి, భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కో ఆప్షన్ సభ్యులు మహ్మద్ ఇర్ఫాన్, కే రాజు, బీ సదానందం, కమల, పీ రమేశ్, వెంకన్న, ముత్తు, దిలీప్, రమేశ్, నర్సింహాచారి, ఒడేలు, సుధాకర్, లక్ష్మీరాజం తదితరులు పాల్గొన్నారు.



భూపాలపల్లి రూరల్ : సంక్షేమ పథకాలపై ఇంటింటా ప్రచారం చేస్తున్న నాయకులు

### బొబ్బలోని పల్లిలో ..

గణపురం : రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో భూపాలపల్లి ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ మండలంలోని చెల్పూర్ గ్రామ శివారులోని బొబ్బలోని పల్లిలో బీఆర్ఎస్ గణపురం మండలాధ్యక్షుడు మోతే కరుణాకర్‌రెడ్డి, చెల్పూర్ గ్రామ సర్పంచ్ మధుసూదన్‌రావు ఆధ్వర్యంలో శుక్రవారం ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరుగుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని తెలియజేస్తూ, అదే విధంగా సీఎం కేసీఆర్ విడుదల చేసిన మ్యానిఫెస్టోను వివరిస్తూ, ఎన్నికల ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, ఎంపీటీసీలు సుధర్మ, రమాదేవి, శివాలయం చైర్మన్ రమేశ్, ఉప సర్పంచ్ రజియా, బీఆర్ఎస్ నాయకులు రవీందర్, సుదాకర్, కనకరాజు, మాదవరావు, రవీందరన్, రాజు, రవీందర్, కృష్ణ, శ్రీనివాస్, రమేశ్, సంతోష్ పాల్గొన్నారు.

## పుట్ట మధును మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ నాయకుల ప్రచారం

మహదేవపూర్, అక్టోబర్ 27 : నిరుపేదలకు అండగా నిలిచే పుట్ట మధునే గెలిపించాలని బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి గోల్కొండ కిరణ్ అన్నారు. శుక్రవారం గడప గడపకు బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలో భాగంగా మండల పరిధిలోని సూరారం గ్రామంలో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ప్రభుత్వం, పుట్ట మధు చేసిన అభివృద్ధి, సంక్షేమ సేవా కార్యక్రమాలు, బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో ఉన్న పథకాలను ప్రజలకు వివరించారు. రానున్న ఎన్నికల్లో పుట్ట మధన్నకు ఓటు వేసి, భారీ మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సూరారం సోషల్ మీడియా ఇన్‌చార్జి వెల్పుల రంజిత్, తుంగ దేవేందర్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా పారిశుధ్య పనులు



ట్రాక్టర్‌లో చెత్తను సేకరిస్తున్న జీపీ సిబ్బంది

మహదేవపూర్, అక్టోబర్ 27 : మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో స్థానిక సర్పంచ్ ఎరవెల్లి నర్సింగరావు ఆధ్వర్యంలో జీపీ సిబ్బంది శుక్రవారం పారిశుధ్య పనులు ముమ్మరంగా చేపట్టారు. జీపీ పరిధిలోని ఎస్సీ కాలనీలో రహదారికి ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలను తొలగించారు. చెత్తా చెదారంను జీపీ ట్రాక్టర్‌లో చెత్తను సేకరించి తరలించారు. రోడ్లపై చెత్తను వేయకూడదని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కాలనీవాసులకు సూచించారు. కార్యక్రమంలో జీపీ సిబ్బంది రంజిత్ పాల్గొన్నారు.

## పరిసరాల శుభ్రత పాటించాలి

మహదేవపూర్, అక్టోబర్ 27 : పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని అంబట్‌పల్లి పీహెచ్‌సీ హెల్త్ సూపర్ వైజర్ ప్రజలకు సూచించారు. శుక్రవారం పీహెచ్‌సీ ఆధ్వర్యంలో గ్రామాల్లో డ్రైడే నిర్వహించారు. మురుగు నీటితో కలిగే అనర్థాలను ప్రజలకు వివరించారు. ఇంటి ఆవరణలోని డ్రమ్ముల్లో, గోళాల్లో నిల్వ ఉన్న నీటిని పారబోశారు. సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించారు. దోమల నివారణ చర్యలను పాటించాలన్నారు. వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు మండల స్థాయి కార్యకర్తల సమావేశం

మల్హర్, అక్టోబర్ 27: నేడు మండల స్థాయి కార్యకర్తల సమావేశం తాడిచర్ల గ్రామంలో నిర్వహిస్తున్నట్లు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కే రాఘవరెడ్డి తెలిపారు. ఈ సమావేశానికి మంథని నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధు, భూపాలపల్లి జడ్పీ చైర్మన్ జక్కు శ్రీహర్షిణీరాకేశ్ హాజరు కానున్నట్లు ఆయన తెలిపారు. మండలంలోని సర్పంచ్‌లు, రైతుబంధు సమితి అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు మధ్యాహ్నం ఒంటిగంటకు హాజరుకావాలని కోరారు.

## ఆదివాసీల ఆరాధ్య దైవం కుమ్రం భీం

చిట్యాల, అక్టోబర్ 27 : జల్, జంగల్, జమీన్ నినాదంతో అడవి బిడ్డల హక్కుల కోసం అలుపెరగని పోరాటం చేసి అమరుడైన కుమ్రం భీం ఆదివాసీల ఆరాధ్య దైవమని అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు పుల్ల మల్లయ్య అన్నారు. శుక్రవారం కుమ్రం భీం వర్ధంతిని పురస్కరించుకుని ఏవైఎస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా మల్లయ్య మాట్లాడుతూ కుమ్రం భీం తన చిన్ననాటి నుంచే పోరుబాట పట్టారని, ప్రజల కోసం, తాను నమ్మిన సిద్ధాంతాల కోసం, బానిసత్వపు సంకెళ్లు తెంచడానికి తన జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏవైఎస్ జిల్లా కార్యదర్శి గుర్రపు రాజేందర్, టీవీఎస్ ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షుడు అల్లకొండ కుమార్, రాజమౌళి, గురుకుంట్ల కిరణ్, గడ్డం సదానందం, నరేశ్ కుమార్ పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న నాయకులు

## పోలింగ్ కేంద్రాల పరిశీలన

కృష్ణకాలనీ, అక్టోబర్ 27 : నవంబర్ 30న తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించనున్న నేపథ్యంలో భూపాలపల్లి మున్సిపల్ పరిధిలోని 11వ వార్డులోని వేశాలపల్లి, పెద్ద కుంటపల్లి, 12, 13 వార్డులైనా కాశీంపల్లి, 9,10 వార్డులైనా పు ల్లూరి రామయ్యపల్లి, మహబూబ్‌పల్లిలోని పోలింగ్ కేంద్రాలను శుక్రవారం భూపాలపల్లి మున్సిపల్ కమిషనర్ అనిల్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల్లో స్థితి గతులను తెలుసుకుని, కేంద్రాల్లో ఓటర్లకు కావాల్సిన వస్తువులను వార్డుల్లో ఉన్న స్థానిక సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అల్పాహారం పిల్లలదరికీ అందుతుందా? లేదా ? అని స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ రెడ్డిని అడిగి తెలుసుకుని, అల్పాహారం భోజనం చేసి, రుచి చూశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న అల్పాహారం రుచికరంగా ఆండాలని, పిల్లలందరూ అల్పాహారం తీనేలా ఉపాధ్యాయులు ప్రోత్సాహించాలన్నారు. అదే విధంగా పాఠశాలలోని పోలింగ్ కేంద్రాలను నేటి నుంచి శుభ్రంగా ఉంచాలని, కేంద్రాలకు కావాల్సిన వస్తువులను తమ దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సదయ్య, వసుధప్రియ, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



పోలింగ్ బూత్‌ను పరిశీలిస్తున్న భూపాలపల్లి మున్సిపల్ కమిషనర్ అనిల్ కుమార్

## బీఆర్ఎస్ గ్రామ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కనకరాజు

గణపురం, అక్టోబర్ 27: భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, భారత రాష్ట్ర సమితి జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి ఆదేశాల మేరకు బీఆర్ఎస్ చెల్పూర్ గ్రామ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా జెట్టి కనకరాజును నియమించినట్లు బీఆర్ఎస్ గణపురం మండలాధ్యక్షుడు మోతే కరుణాకర్ రెడ్డి, చెల్పూర్ గ్రామ సర్పంచ్ నడిపెల్లి మధుసూదన్ రావు, ఎంపీటీసీలు చెన్నూరి రమాదేవి మదూకర్, పొనగంటి సుదర్మ మలాహల్‌రావు, పీఏసీఎస్ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి తెలిపారు. ఈ మేరకు మండలాధ్యక్షుడు మోతే కరుణాకర్ రెడ్డి శుక్రవారం నియామక పత్రాన్ని అందజేశారు. చెల్పూర్ గ్రామ బీఆర్ఎస్ నాయకులు మాదవ రావు, శ్రీనివాస్ రావు, ముగులోజు రవీందర్, అంజాద్, కృష్ణ, అల్లూరి శ్రీను, నరేశ్, సుధాకర్, రాకేశ్, రమేశ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య యువజన సంఘం పట్టణాధ్యక్షుడిగా శ్రీనివాస్

మహదేవపూర్, అక్టోబర్ 27 : మహదేవపూర్ పట్టణ ఆర్యవైశ్య యువజన సంఘం పట్టణాధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన చిటికేసి శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల కేంద్రంలోని ఆర్యవైశ్య సంఘం భవనంలో శుక్రవారం ఆర్యవైశ్య పట్టణ యువజన సంఘం ఎన్నిక నిర్వహించారు. ఎన్నికల అధికారులుగా చిటికేసి చక్రధర్, ఎనగందుల నాగభూషణం వ్యవహరించగా, పట్టణ అధ్యక్షుడిగా శ్రీనివాస్‌ను సంఘ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన పట్టణ అధ్యక్షుడిని పలువురు శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాళేశ్వర ముక్తీశ్వర ఆలయ డైరెక్టర్, మాజీ పట్టణాధ్యక్షుడు కలికోట దేవేందర్, మండల ఆర్యవైశ్య అధ్యక్షుడు శ్రీమన్నారాయణ, సంఘ సభ్యులు కృష్ణమూర్తి, ఇమ్మడి జగదీశ్వర్, సిరిపురం సుధాకర్, కలికోట మహేశ్, సిరిపురం శ్రీనివాస్, శివనాద్రి ప్రదీప్‌కుమార్, సత్యనారాయణ పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ మండల యూత్ ఉపాధ్యక్షుడిగా మనోజ్

మహదేవపూర్, అక్టోబర్ 27 : మండల కేంద్రానికి చెందిన తోట మనోజ్ బీఆర్ఎస్ మండల యూత్ ఉపాధ్యక్షుడిగా నియమితులయ్యారు. బీఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, పెద్దపల్లి జిల్లా జడ్పీ చైర్మన్ పుట్ట మధు, జయశంకర్ భూపాలపల్లి జిల్లా జడ్పీ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిణిరాకేశ్ నియామకపత్రాన్ని మనోజ్‌కు అందజేశారు. తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తించి బీఆర్ఎస్ బలోపేతానికి కృషి చేస్తూ రానున్న ఎన్నికల్లో పుట్ట మధన్న గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతానని మనోజ్ వెల్లడించారు. తన నియామకానికి సహకరించిన బీఆర్ఎస్ నాయకులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.